# అనుభవం...



## కుటుంబ బాధ్యత



వడ్లమూడి గ్రామానికి చెందిన ఐదేళ్ళ బాలగని నాగ గణేష్ దీపక్ కళ్ళు పుట్టుకలోనే నీలిరంగులో ఉన్నాయి. విజయవాడ ఎల్విపిఇఐలోని డా ప్రదీప్ కుమార్ దీనిని కాంజినీటల్ హెరిడిటరీ ఎండోథెలియల్ డిస్ట్రోఫీగా (కార్నియాలోని దోషపూరిత ఎండోథెలియల్ కణాలు) గుర్తించారు. గ్లకోమాకు శస్త్రచికిత్స చేసిన తరువాత కూడా కళ్ళల్లోని నీలి ఛాయలు పరిష్కారం లేకుండా మిగిలిపోయాయి. బాబును హైదరాబాద్ కేంద్రానికి తీసుకువెళ్ళమని సూచించారు. హైదరాబాద్ ప్రాంగణంలో డా జగదీష్ రెడ్డి నాగ గణేష్‌కు ముందు కుడికంటిలో, ఆ తరువాత ఎడమకంటిలో మసకబారిన కార్నియాకు బదులు దాతల పారదర్శక కార్నియాలను పెట్టి కార్నియా మార్పిడి చేసారు. ఆ తరువాత డా ప్రీతి ఛబ్లాని బాబు రెండు కళ్ళల్లో శుక్లాలను తీసివేయడానికి శస్త్రచికిత్స చేసారు.

ఇన్ని శస్త్రచికిత్సలు ఆ చిన్న బాబు మరియు అతని కుటుంబంలో ఒక బాధ్యతాయుత భావం నాటుకునేటట్లు చేసాయి. ప్రతి సాయంత్రం ఆడుకునే ముందు స్కూలు పని పూర్తిచేయాలనే బాబు చురుకుదనం పట్ల అతని అమ్మమ్మ, నాయనమ్మలిద్దరూ ఎంతో గర్వపడుతున్నారు. కుటుంబం కూడా జన్మతః మరియు వారసత్వ కంటి వ్యాధిపట్ల చాలా అప్రమత్తంగా ఉన్నారు. నాగ గణేష్ తమ్ముడు దీని బారిన పడలేదు కానీ అతని చిన్న దాయాదిని మాత్రం దురదృష్టం వెంటాడింది. అతనిని అతని నాయనమ్మ క్రమబద్ధంగా పరీక్షలు మరియు చికిత్సకొరకు ఎల్విపిఇఐకి తీసుకువస్తున్నది.

## చుక్కలమందు/చలవ కళ్ళద్దాలు/లెన్సులు లేవు కానీ అతని ద్వంద్వ దృష్టి పోయింది



నేను యూఏఈనుంచి మునా అల్స్ సువైదీ. నా తమ్ముడికి ఎల్విపిఇఐలో కార్నియా మార్పిడి చేసారు. కంటి సమస్యలకు నేనూ, నా తల్లిదండ్రులు కూడా ఇక్కడ చికిత్స చేయించుకున్నాము. ఇప్పుడు నేను కంటిని బలహీనపరిచే ద్వంద్వ దృష్టి ఉన్న నా దాయాది వెంట వస్తున్నాను. అతను మామూలుగా చూడటానికి కష్టపడుతున్నాడు. అతని తలను ఒక నిర్దిష్ట స్థానంలో పక్కకి పట్టుకున్నప్పుడే ద్వంద్వ దృష్టి పోతుంది. అతను పోలీసు విభాగంలో శిక్షణారంగంలో పనిచేస్తున్నాడు. వ్యక్తులతో వ్యవహరించేటప్పుడు లేదా సమావేశాలకు వెళ్ళవలసి వచ్చినప్పుడు ఇది అతనికి చాలా ఇబ్బందికరంగా ఉంటున్నది. అతను అమెరికా మరియు కొరియాలకు చికిత్సకై వెళ్ళినప్పుడు వారు అతనికి రెండు వేర్వేరు శస్త్రచికిత్సలు చేయవలసి వస్తుందని చెప్పారు. మాకు విజయవంతంగా చికిత్స జరిగింది కాబట్టి మా కుటుంబం అతనికి ఎల్విపిఇఐకి వెళ్ళమని సలహా ఇచ్చింది. ఇక్కడ కేవలం ఒక్క శస్త్రచికిత్స అతనికి అవసరమైన ఫలితాలనిచ్చింది. కళ్ళకు చుక్కలమందు లేదు, చలువ కళ్ళద్దాలు లేవు, లెన్సులు లేవు కానీ అతని ద్వంద్వ దృష్టి 95% పైగా పోయింది. అతను సంతోషంతో ఏడ్చేసాడు. తనకు వచ్చిన అపారమైన ఉపశమనానికి అతను దేవుడికి ముందుగా ధన్యవాదాలు తెలుపుకున్నాడు. తనకు చికిత్స చేసిన సర్జన్ డా రమేష్ కేకున్నయ మరియు అతని బృందానికి కూడా చాలా కృతజ్ఞతలను వ్యక్తం చేసాడు. తమ చికిత్సకు చెల్లించలేనివారికి మా ఖర్చులో చికిత్సనందించడానికని మేము ఆసుపత్రికి విరాళాన్నిచ్చాము.